నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
16 అక్టోబర్ 2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# పల్నాడులో జిల్లాలో...
# వ్యూహం మార్చుతోన్న టిడిపి..!!




- -ఎంపి అభ్యర్థిగా పుట్టా మహేష్‌యాదవ్ ఖరారు..!
- -పొత్తులో భాగంగా 'జనసేన'కు నరసరావుపేట అసెంబ్లీ
- -ఇప్పటికే అంతర్గతంగా నేతలను కలుస్తున్న మహేష్‌యాదవ్
- -స్పెషల్ సెక్యూరిటీకి వాకీ..టాకీలను ఇచ్చఇన వైనం
- -ఎప్పటికప్పుడు సర్వే చేయించుకుంటున్న సదరు నేత
- -ఎన్నికల నోటిఫికేషన్‌లోగా నియోజకవర్గాలలో పర్యటన



**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ ఎప్పటికప్పుడు వ్యూహాలను మార్చు కుంటోంది. శత్రువు బలంగా ఉన్న నేపథ్యంలో వారి బలహీనతలను పరిగణలోకి తీసుకుని వ్యఊహాలు మార్చుకుంటే విజయం సాధించవచ్చని ఛాణిక్య సూక్తిని అమలు చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు ఎప్పటి కప్పుడు వ్యూహాలు మార్చుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా గతంలో ఉన్నడూ లేని మిగతాది 4లో..

## పల్నాటివ్యాప్తంగా..
# "న్యాయానికి సంకెళ్లు"



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు చేపట్టిన న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి పల్నాడు జిల్లావ్యాప్తంగా టిడిపి నేతలు చేతులుగా సంకెళ్లు వేసుకుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని, ప్రభుత్వం ఆధర్మంగా ప్రవర్తిస్తోందని వారు దుయ్య పట్టారు. వైసిపి చేస్తున్న చర్యలకు తగిన మూలిన చెల్లించుకుంటుందన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అధికారుల పక్షపాతం విడనాడా అన్నారు. 40ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబు ఎలాంటి దుర్మార్గం చేయలేదని, కావాలని వైసిపి నేతలు ఇలాంటి కట్టుకథలు అన్నీ ఆయన జైలు పాలు చేశారన్నారు. చివరికి ధర్మమే గెలుస్తుంది అన్నారు. ఆయన ఇబ్బందులు పాలు చేయడానికి అనేక పీటి వారెంట్ వేస్తున్నారు అన్నారు. 74ఏళ్ళ వయసులో ఆయన ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆయన ఆరోగ్యం క్షేనించే విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం ఇలాగనే వ్యవహరిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇకనుంచి ప్రజా క్షేత్రంలోని తేల్చుకుంటామని మిగతాది 4లో..

# ముస్లింలు వైసిపికి అండగా ఉండాలి

కాంగ్రెస్ నుంచి వైయస్సార్సీపీలోకి చేరిన ముస్లిం కుటుంబాలు

ఎన్నికల సమయంలో చేరటం కొత్త ఉత్తేజానిస్తుంది

కష్టపడి పని చేస్తే పార్టీలో సముచిత స్థానం

రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు



వివరాలు 8 లో

## నవరాత్రులకు ముస్తాబైన ఆలయాలు



వివరాలు 8 లో

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



## బీసీ సంఘం ఆధ్వర్యంలో ....

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు యదవల్లి ఏడుకొండలు,నూర్ భాషా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల కాశీం సైదా ఆధ్వర్యంలో మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమా నికి విచ్చేసిన నలబోతుల రాజు, కంభం పాటి రాము మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయాలను, ఆయన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని,భారత అణు వైజ్ఞానిక రంగంలో విప్లవత్మకమైన మార్పులు తీసుకొచ్చి భారత క్షిపణుల అణు పరిజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు యడవల్లి ఏడుకొం డలు,నూర్ భాషా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల ఖాసీం సైదా,నూర్ భాషా సంఘం రాష్ట్ర ఆర్గనైజి ంగ్ సెక్రటరీ దూదేకుల సలీం,రజక సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు కంభం పాటి ముక్కంటి, ముస్లిం యూత్ నాయకులు సయ్యద్ ఆరిఫ్, దూదేకుల బాబు,ఎస్బి టైలర్ సైదా,మస్తాన్, శ్రీను, బ్రహ్మం,షరీఫ్, సిలార్,సైదా, కర్పూరపు కోటి,హసేన్, సత్యనారాయణ పాల్గొన్నారు.



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: యువతకు స్పూర్తి డా. అబ్దుల్ కలాం అని, క్షిపణుల, ఉపగ్రహాల రూపకల్పనతో మనదేశాన్ని శక్తివంతమైన దేశంగా మలచిన క్షిపణి పితామహులు డా.ఎపిజె అబ్దుల్ కలాం... అని స్వామి వివేకానంద చైతన్య భారతి సభ్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు జె పి ఎస్ శాస్త్రి తెలిపారు. దివంగత భారత రాష్ట్రపతి, భారతరత్న డా. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం యోగా తరగతిలో జరిగిన కార్యక్రమంలో కలాం దేశానికి అందించిన సేవలను, వారి వ్యక్తిత్వమును శాస్త్రి వివరించారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కలాం చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డులోని కలాం విగ్రహంవద్ద జరిగిన కార్యక్రమమునకు స్వామి వివేకానంద చైతన్య భారతి కోశాధికారి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా, సభ్యులు దేవరశెట్టి రవికుమార్ కలాం జీవితంలో ఆచరించిన ఉన్నత విలువలను ఆవిష్కరించారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్, నారయణ సేన నగర సంకీర్తన అద్యక్షుడు అన్నం వెంకటరమణ విగ్రహమునకు పూల మాలలు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, యోగాసాధకులు, ఏ.జీ.కే. ఎం. వాకర్స్ అసోసియేషన్, నగర సంకీర్తన సంఘ సభ్యులు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవ కులు పాల్గొని డా.కలాం విగ్రహమునకు పుష్పాంజలి ఘటించారు. తొలుత యోగా సాధకులు లక్ష్మయ్య, చలువాది సత్యనారా యణ కలాం చిత్రపటానికి పూలమాలవేశారు.



## అబ్దుల్ కలాం నేటి తరానికి ఆదర్శం: సాయి మార్కొండారెడ్డి

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం జీవితం నేటి తరానికి ఆదర్శం అని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండా రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక చక్రధర్ డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుర్రి సాయి మార్కొండారెడ్డి, బత్తుల ఏడుకొం డలు, ఎర్రబోతుల శ్రీనివాసరావు హాజర య్యారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు అబ్దుల్ కలాం భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కళాశాలలో అబ్దుల్ కలాం జీవిత చరిత్ర గురించి జరిగిన డిబేట్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లను అందజే శారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ సలహాదారులు చుండూరు వెంకటే శ్వర్లు, అధ్యక్షులు విడేల శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర రెడ్డి, అల్లం కోటిరెడ్డి, అంకా ప్రకాష్, నరసింహారావు, కళాశాల అధ్యాపకులు యం మహేశ్వర్ రెడ్డి, జి వెంకటేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కేఎన్ఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ...

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: కెయన్ ఆర్ విద్యాసంస్థలనందు భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహా రావు,బాడిస మస్తాన్ రావు, అధ్యాపకు లు,విద్యార్థిని విద్యార్థులు అబ్దుల్ కలాం చిత్రపటానికు పూలంకృతులను చేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ భారత రాష్ట్రపతికి ముందు అబ్దుల్ కలాం రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోలో ఏరో స్పేస్ ఇంజనీరింగ్ గా పని చేశారు.మిస్సైల్ మాన్ గా పేరు తెచ్చుకున్నారు.నేటి యువత దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళటానికి యువతని తన ఉపన్యాసాల ద్వారా వారి ప్రసంగాల ద్వారా ఎంతో మంది యువతకు ఆదర్శవంతమైన సందేశాలను తెలియజేశారు.ప్రతి విద్యార్థి తమ జీవితంలో అబ్దుల్ కలాంను ఆదర్శం గాతీసుకొని మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్ నరసింహారావు,ఎస్.సోమ శేఖర్,షేక్ రజియా, డి మల్లేశ్వరి,డి.సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మానవాతవాది అబ్దుల్ కలాం...!!

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: దేశం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, యువతకు స్పూర్తి వంతుడు, దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు, గొప్ప మానవతావాది మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్.ఏపిజె అబ్దుల్ కలాం మని జై భీమ్ భారత్ పార్టీ(జీబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. డాక్టర్.ఏపిజే.అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం సత్తెనపల్లి రైల్వేస్టేషన్ రోడ్డు లో ఉన్న కలాం విగ్రహం వద్ద జరిగిన జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కలలు కనండి వాటి సాకారం దిశగా యువత పయనిస్తూ దేశ గౌరవాన్ని నలుదిశలు వ్యాప్తి చెందేలా పాటుపాడాలని పేర్కొన్నారు. నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు కలాం బాటలో యువత పయనిస్తే ఉజ్వల భవిష్యత్తు సాకారమవుతుందని చెప్పారు. అనంతరం ఆయన కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాంతగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, మహంకాళి వెంకట్రావ్, ఏకుల కమల్ కుమార్, దాసరి వెంకటేశ్వర్లు, మాలపాటి దేవరాజ్ పాల్గొన్నారు.

## నకరికల్లు అబ్దుల్ కలాం





నకరికల్లు, మేజర్‌న్యూస్: డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగాది ఆదివారం గుండ్లపల్లి హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, పేదవారికి న్యూట్రిషన్ ఫుడ్స్ మరియు మరియు అన్నదాన కార్యక్రమం గుండ్లపల్లి గ్రామం లోని ఉర్దూ స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పల్నాడు జిల్లా డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ కే వినాయక మరియు జూనియర్ సివిల్ జడ్జి KVS హరీష్ బాబు పాల్గొని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలతో సత్కరించినారు . ఈ సందర్భంగా డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ వినాయక వారి త్యాగాలను కొనియాడారు .మరో ముఖ్య అతిధి జూనియర్ సివిల్ జడ్జి KVS హరీష్ బాబు మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన బాధ్యత ఆవశ్యకత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో APVVP గవర్నమెంట్ నరసరా వుపేట వారి సమక్షంలో సుమారు 70 మంది స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ది గుండ్లపల్లి హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ ప్రెసిడెంట్ చందా మీరా మరియు ఆర్గనైజ్ సెక్రెటరీ హిమామ్ వలి మాట్లాడుతూ అబ్దుల్ కలాం ప్రపంచానికి డిజిటల్ మార్గదర్శి అని, ఆదర్శ ప్రాయుడని, నిస్వార్థపరుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి గ్రామ ప్రజలు మరియు ది గుండ్లపల్లి హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉరితీయబడుతుంది



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్ : "రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉరితీయ బడుతుంది. అరాచకం రాజ్యం ఏలు తుంది" ఆధారమే లేని స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్ట్ జరిగి 35 రోజులు అవుతుంది. కేసులమీద, కేసులు పెడు తూ ఎలాగైనా బాబుని జైల్లోనే ఉంచా లని చూస్తున్నారు... దీనిలో భాగంగానే తెలుగుదేశం పార్టీ పిలుపులో మేరకు ఆదివారం "ప్రజాస్వా మ్యానికి ఉరి" అనే కార్యక్రమం పట్టణంలోని రఘురాం నగర్ లో నిర్వహించటం జరిగిందని తెలుగు దేశం నాయకులు చెప్పారు. "ప్రజాస్వామ్యని కాపాడండి. న్యాయం చేయండి. రాష్ట్రాన్ని కాపాడండి.అక్రమ అరెస్ట్ లను ఖండించండి. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి. ఆంధ్ర ప్రదేశ్‌ను కాపాడండి. అనే నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, చుక్కప ల్లి కేశవరావు,11 వ వార్డు అధ్యక్షులు చుక్కపల్లి కొండలరావు, తెలుగు మహి ళా నేత మన్నెం శారద దేవి, జింకా లోకేశ్వరరావు, వేంపాటి వేదాద్రి, దేవతి ప్రసాదరావు, శిరసాల భుజం గరావు, మారెళ్ల స్వామి, చుక్కపల్లి శ్రీనివాస రావు,ధనేకుల సాంబశివరావు, అన్నే సుమన్, మన్నెం వేంకట రామ య్య, గురజాల సరోజిని, నిమ్మగడ్డ నాగ జ్యోతి, చుక్క పల్లి శాంతకుమారి, గన్నమనేని సరోజిని, పోతుగంటి నరసింహారావు, బత్తిన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# "న్యాయానికి సంకెళ్లు" పేరిట నిరసన

నకరికల్లు, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం, అన్యాయమని నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో టిడిపి శ్రేణుల ఆందోళన చేశారు.సత్తెనపల్లి టిడిపి ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ, నాగోతు శౌరయ్య ఆదేశాల మేరకు నకరికల్లు మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టిడిపి శ్రేణులు అనంతరం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించి, న్యాయానికి సంకెళ్లు వేసిన సీఎం జగన్ నియంతృత్వ పోకడలు దేశమంతా తెలిసేలా ఆదివారం (15న) రాత్రి 7 గంటల నుంచి 7.05 నిమిషాలు మధ్యలో చేతులకు తాడు,రిబ్బను కట్టుకొని తమ నిరసనను తెలియజేశారు. న్యాయానికి ఇంకెన్నాళ్లీ సంకెళ్లని నినదించారు. చంద్రబాబు ధర్మ పోరాటానికి మద్దతుగా నిలవాలని పార్టీ శ్రేణులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరాలపాటి వలి, రంజాన్ షరీఫ్, ఇమాంసా, కోలుముల జాను,మౌలాలి, జూపల్లి లక్ష్మయ్య, సైదా, మీరా, బత్తుల సాంబయ్య, బడేల్, మహమ్మద తోపాటు మహిళలు యువత పాల్గొన్నారు.



# పతకాల 'సెంచరీ'

**ఏషియన్ గేమ్స్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. 28 స్వర్ణం, 38 రజత, 41 కాంస్య పతకాలతో భారత అథ్లెట్లు 107 పతకాలను సాధించారు. 60 ఏళ్ల ఆసియా క్రీడల చరిత్రలో భారత్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. పతకాల పట్టికలో చైనా అగ్రస్థానంలో నిలవగా.. భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. గత ప్రదర్శనతో పోలిస్తే సంతోషమే కానీ చైనా (383), జపాన్ (188)లతో పోల్చుకుంటే సాధించాల్సింది ఇంకా చాలా ఉందని చెప్పాలి. ఆసియాడ్‌లో భారత ప్రస్థానం, 2023 క్రీడల విశేషాలు తెలుసుకుందాం...**

19వ ఆసియాడ్‌లో 660మంది అథ్లెట్ల భారత బృందం 28 స్వర్ణ, 38 రజత, 41 కాంస్య పతకాలు సాధించింది. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో అంచనాలకు మించి రాణించగా ఆర్చరీ, షూటింగ్‌లో ఆధిపత్యం ప్రదర్శించారు. భారత్ నాలుగో స్థానంతో ఉత్తమంగా రాణించడం వెనుక మన ఆటగాళ్ల కృషి, పట్టుదల ఎంతో ఉంది. వీరిలో తొలిసారి పాల్గొన్న వారే ఎక్కువ మంది కావడం విశేషం. గత క్రీడల్లో ఎనిమిదో స్థానానికే పరిమితమైన భారత్ ఈమారు నాలుగో ర్యాంక్‌కు చేరింది.

**ఏవిభాగంలో ఎన్ని..?**

అథ్లెటిక్స్, షూటింగ్‌లోనే (29,22) ఎక్కువ పతకాలు దక్కాయి. భారత్ సాధించిన స్వర్ణాల్లో ఈ రెండు విభాగాల నుంచే సగం ఉన్నాయి. షూటింగ్‌లో ఏడు బంగారు పతకాలు నెగ్గగా, అథ్లెట్లు ఆరు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఆర్చరీలో ఐదు పసిడి పతకాలు సహా తొమ్మిది పతకాలు లభించాయి. జ్యోతి సురేఖ, ఓజాస్ డియోతలే హ్యాట్రిక్ గోల్డ్‌లతో మెరిశారు. 3 వేల మీటర్ల స్టీపుల్ చేజ్‌లో అవినాష్ సబ్లే, జావెలియన్ త్రోయర్ అన్నూ రాణి, 5వేల మీటర్లలో పారుల్ చౌదరి దేశానికి తొలి బంగారు పతకాలు అందించారు. ఇక, 4x400 రిలే జట్టు తొలిసారి స్వర్ణంతో సాధించింది. షూటింగ్‌లో ఇషా సింగ్, ఐశ్వరీ ప్రతాప్ సింగ్ నాలుగేసి పతకాలతో ప్రతిభ చాటారు. 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో సిఫ్ట్ కౌర్ శర్మ రికార్డు స్వర్ణంతో మెరిసింది.

టోర్నీ లోఆధిపత్యం ప్రదర్శించిన భారత పురుషుల హాకీ జట్టు స్వర్ణంతోపాటు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఫైనల్లో పటిష్ట జపాన్‌ను 5-1తో చిత్తు చేయడం ఒక ఎత్తయితే.. అంతకుముందు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 10-2తో చిత్తు చేయడం మరో ఎత్తు. 180మ్యాచ్‌ల్లో పాక్‌పై భారత్‌కు ఇదే భారీ

**2023 ఏషియా గేమ్స్‌లో వివిధ క్రీడల్లో భారత్ పతకాలు**

| క్రీడ | గోల్డ్ | సిల్వర్ | బ్రాంజ్ | మొత్తం |
|---|---|---|---|---|
| షూటింగ్ | 7 | 9 | 6 | 22 |
| అథ్లెటిక్స్ | 6 | 14 | 9 | 29 |
| ఆర్చరీ | 5 | 2 | 2 | 9 |
| స్క్వాష్ | 2 | 1 | 2 | 5 |
| క్రికెట్ | 2 | 0 | 0 | 2 |
| కబడ్డీ | 2 | 0 | 0 | 2 |
| బాడ్మింటన్ | 1 | 1 | 1 | 3 |
| టెన్నిస్ | 2 | 0 | 0 | 2 |
| ఈక్వెస్టైన్ | 1 | 0 | 1 | 2 |
| హాకీ | 1 | 0 | 1 | 2 |
| రోయింగ్ | 0 | 2 | 3 | 5 |
| చెస్ | 0 | 2 | 0 | 2 |
| రెజ్లింగ్ | 0 | 1 | 5 | 6 |
| బాక్సింగ్ | 0 | 1 | 4 | 5 |
| సెయిలింగ్ | 0 | 1 | 2 | 3 |
| బ్రిడ్జ్ | 0 | 1 | 0 | 1 |
| గోల్ఫ్ | 0 | 1 | 0 | 1 |
| ఊషూ | 0 | 0 | 0 | 1 |
| రోలర్ స్కేటింగ్ | 0 | 0 | 2 | 2 |
| కానోయి | 0 | 0 | 1 | 1 |
| సెపక్‌తక్రా | 0 | 0 | 1 | 1 |
| టేబుల్ టెన్నిస్ | 0 | 0 | 1 | 1 |
| **మొత్తం** | **28** | **38** | **41** | **107** |

గెలుపు. భారత మహిళల జట్టు కాంస్యం సాధించింది. టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ బోపన్న-రుతుజా భోసాలే జంట స్వర్ణం సాధించగా, స్క్వాష్‌లో రెండు పసిడి పతకాలు లభించాయి. క్రికెట్‌లో అఫ్ఘానిస్థాన్‌తో ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయినా మెరుగైన సీడింగ్ కారణంగా టీమిండియా పసిడి సొంతం చేసుకొంది. ఇక కబడ్డీలో డిఫెండింగ్ చాంప్ ఇరాన్‌తో ఫైనల్ పోరు వివాదాస్పదమైనా భారత్ పసిడి నెగ్గింది. మహిళల కబడ్డీ ఫైనల్‌లో చైనీస్ జట్టును చిత్తు చేస్తూ భారత్ స్వర్ణంసాధించింది. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి జోడీ దేశానికి తొలి పసిడి అందించింది. ఈక్వెస్ట్రియన్ డ్రెస్సేజ్ ఈవెంట్‌లో తొలిసారి స్వర్ణం లభించగా.. 29ఏళ్ల తర్వాత కనోయింగ్ విభాగంలో పతకం దక్కింది. ఇక రెజ్లింగ్ 86 కిలోల విభాగంలో దీపక్ పునియా రతజ పతకం సాధించాడు. అలాగే ఆర్చరీ ఈవెంట్‌లో మొత్తం

పతకాలు సాధించి సంచలనం సృష్టించారు. 100 మీటర్ల హార్డిల్స్‌లో జ్యోతి యర్రాజీ రజతం సాధించింది. ఇక నిఖత్ జరీన్ బాక్సింగ్‌లో కాంస్యం సాధిస్తే, షూటింగ్‌లో ఈషా సింగ్ రజతంతో మెరిసింది. తిలక్‌వర్మ ఏషియన్ గేమ్స్ టీ20 క్రికెట్‌లో భారత్ స్వర్ణం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. హెప్టాథ్లాన్‌లో అగసర నందిని కాంస్య పతకంతో చరిత్ర సృష్టించింది.

**ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ..**

1951లో జరిగిన తొలి ఆసియా క్రీడల్లో భారత్ 15 స్వర్ణాలు, 16 రజతాలు, 20 కాంస్యాలతో మొత్తం 51 పతకాలతో రెండో స్థానంలో నిలిచింది. క్రమంగా భారత్ పరిస్థితి గజారింది. రెండో ఆసియా క్రీడల్లో కేవలం 5 స్వర్ణాలు సహా మొత్తం 17 పతకాలతో 5వ స్థానానికి పరిమితమైంది. ఆ తరువాత 1962లో 4వ ఆసియా క్రీడల్లో 10 స్వర్ణాలు, 13 రజతాలు, 10 కాంస్యాలతో మొత్తం 33 పతకాలతో 3వ స్థానానికి చేరింది. 1990లో




నాలుగు పతకాలను భారత్ కైవసం చేసుకుంది. ఈ విభాగంలో అదితి గోపీచంద్ కాంస్యం సాధించింది. ఆర్చరీ పురుషుల విభాగంలో ఓజాస్ స్వర్ణం గెలుచు కోగా.. అభిషేక్ రజతం సాధించాడు. హెప్టాథ్లాన్ విభాగంలో అగసర నందిని కాంస్య పతకం సాధించింది. చెస్‌లో భారత్ రెండు రజత పతకాలు సాధించింది. కోనేరు హంపీ, హారిక ద్రోణవల్లి, వైశాలి, వంతిక, సవితలతో కూడిన మహిళా బృందం రజత పతకాలు అందుకుంది. పురుషుల జట్టులో ప్రజ్ఞానంద, గుకేష్, విదిత్ గుజరాతీ, అర్జున్, హరికృష్ణలు రజతాలు దక్కించుకున్నారు.

**చరిత్ర సృష్టించిన తెలుగు తేజాలు..**

తెలుగు క్రీడాకారులు ఆసియాడ్‌లో సత్తా చాటారు. తెలుగు తేజం జ్యోతి సురేఖ ఆర్చరీలో మొత్తం 3 బంగారు

**ఏషియా గేమ్స్‌లో భారత్ సాధించిన పతకాలు**

| ఏడాది | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం | స్థానం |
|---|---|---|---|---|---|
| 1951 | 15 | 16 | 20 | 51 | 2 |
| 1954 | 5 | 4 | 8 | 17 | 5 |
| 1958 | 5 | 4 | 4 | 13 | 7 |
| 1962 | 10 | 13 | 10 | 33 | 3 |
| 1966 | 7 | 3 | 11 | 21 | 5 |
| 1970 | 6 | 9 | 10 | 25 | 5 |
| 1974 | 4 | 12 | 12 | 28 | 7 |
| 1978 | 11 | 11 | 6 | 28 | 6 |
| 1982 | 13 | 19 | 25 | 57 | 5 |
| 1986 | 5 | 9 | 23 | 37 | 5 |
| 1990 | 1 | 8 | 14 | 23 | 11 |
| 1994 | 4 | 3 | 16 | 23 | 8 |
| 1998 | 7 | 11 | 17 | 35 | 9 |
| 2002 | 11 | 12 | 13 | 36 | 7 |
| 2006 | 10 | 17 | 26 | 53 | 8 |
| 2010 | 14 | 17 | 34 | 65 | 6 |
| 2014 | 11 | 10 | 36 | 57 | 8 |
| 2018 | 16 | 23 | 31 | 70 | 8 |
| 2023 | 28 | 38 | 41 | 107 | 4 |

జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ కేవలం ఒక్క స్వర్ణం సాధించి ఓవరాల్ గా 23 పతకాలతో 11వ స్థానంతో నిలిచింది. తరువాత ఏషియన్ గేమ్స్‌లో భారత్ ప్రదర్శన మెరుగైంది. 2002లో 36 మెడల్స్ రాగా.. 2006లో 53 పతకాలు వచ్చాయి. 2006, 2010, 2014, 2018, 2023 ఆసియా క్రీడలలో యాభైకి పైగా పతకాలను భారత ఆటగాళ్లు గెలిచారు. గత ఆసియా క్రీడల్లో 16 స్వర్ణాలు, 23 రజతాలు, 31 కాంస్యాలతో మొత్తం 70 పతకాలు సాధించింది. 2023 చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్య పతకాలు సహా మొత్తం 107 పతకాలతో తొలిసారి 100 మార్కు దాటింది.

ఆసియా క్రీడల్లో మొదటి నుంచి ఇప్పటివరకూ భారత్ మొత్తంగా 753పతకాలను సాధించింది. ఇందులో 173 స్వర్ణాలు, 238 రజతాలు, 348 కాంస్యాలున్నాయి. అథ్లెటిక్స్ విభాగంలో భారత్ కు అధికంగా 254 పతకాలు రాగా, అందులో 79 గోల్డ్ మెడల్స్ ఉన్నాయి.

**ఆసియాక్రీడలు -ముఖ్యాంశాలు**

చైనాలోని హాంగ్‌జౌ వేదికగా సెప్టెంబరు 23న ప్రారంభమైన ఆసియాక్రీడలు అక్టోబరు 8న ముగిశాయి. వీటి ముఖ్యాంశాలు...

☆ ప్రతిష్మాత్మక ఆసియా క్రీడల్లో పతకాల సెంచరీ చేయడమే లక్ష్యంగా నీరజ్‌చోప్రా సారథ్యంలోని భారత అథ్లెట్ల బృందం సిద్ధమైంది.

☆ ప్రారంభ వేడుకల్లో లవ్లీనా బొర్గొహెయిన్, హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ భారత త్రివర్ణ పతాకాన్ని చేతబూని భారత బృందానికి నాయకత్వం వహించారు. ముగింపు వేడుకల్లో భారత సీనియర్ హాకీ ప్లేయర్ పీఆర్ శ్రీజేష్ జాతీయ పతాకధారిగా వ్యవహరించారు.

**ఆసియా క్రీడలు - 2023 పతకాల పట్టిక**

| రాంక్ | దేశం | గోల్డ్ | సిల్వర్ | బ్రాంజ్ | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | చైనా | 201 | 111 | 71 | 383 |
| 2. | జపాన్ | 52 | 67 | 69 | 188 |
| 3. | ద.కొరియా | 42 | 59 | 89 | 190 |
| 4. | ఇండియా | 28 | 38 | 41 | 107 |
| 5. | ఉజ్బెకిస్థాన్ | 22 | 18 | 31 | 71 |

**ప్రధాని నరేంద్ర మోదీ హర్షం**




భారత్ రికార్డ్ స్థాయిలో 107 పత కాలు సాధించడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. 'ఆసియా క్రీడల్లో భారత్ చరిత్రాత్మక ఘనత సాధించింది. మన అథ్లెట్లు 60 ఏళ్ల చరిత్రలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి 107 పతకాలను సాధించడం పట్ల దేశం యావత్తూ ఆనందిస్తోంది. అకుంఠిత పట్టుదల, దీక్ష, కఠిన శ్రమతో మన ఆటగాళ్లు దేశం గర్వించేలా చేశారు. వారి విజయాలు మనకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి, అత్యున్నత లక్ష్యాలను చేరుకునేందుకు స్ఫూర్తినిస్తాయి' అని ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు.

☆ ఆసియా గేమ్స్‌కు చైనా ఆతిథ్యం ఇవ్వడం ఇది మూడోసారి. 1990లో బీజింగ్, 2010 గంగ్జౌలో ఈ పోటీలు నిర్వహించారు.

☆ వాస్తవానికి ఏషియన్ గేమ్స్ 2022లో జరగాల్సింది. కానీ చైనాలో కరోనా విజృంభణతో ఈ ఏడాదికి వాయిదా పడ్డాయి.

☆ 45 దేశాలనుంచి 40క్రీడాంశాల్లో మొత్తం 12,407 మంది అథ్లెట్లు పోటీలలో పాల్గొన్నారు.

☆ చైనా (201 స్వర్ణాలు, 111 రజతాలు, 71 కాంస్యాలు) 383 పతకాలతో అగ్ర స్థానంలో నిలిచింది. జపాన్(188),దక్షణ కొరియా(190) రెండు, మూడు స్థానాలలో నిలిచాయి.

☆ భారత్(28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలు) 107 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచింది.

☆ మహిళల కబడ్డీలో భారతజట్టు స్వర్ణం గెలుచుకోవడం ద్వారా 100 పతకాల మార్కు అందుకుంది.

☆ హాంగ్‌జౌ ఆసియాక్రీడలలో 45 దేశాలు పాల్గొనగా 4 దేశాలు (భూటాన్,తూర్పుతిమోర్, మాల్దీవులు, యెమన్) ఒక్క పతకం కూడా సాధించలేదు.

☆ ఆసియా ఒలింపిక్ కౌన్సిల్(వోసీఏ) తాత్కాలిక అధ్యక్షుడు రణధీర్‌సింగ్ 19వ ఆసియాగేమ్స్ ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు. 2026లో ఐచీ-నగోయా(జపాన్) ఆసియా క్రీడలకు ఆతిథ్యమివ్వనుంది.

**మరిన్ని పతకాల సాధన ఎలా..**

గతంలో కన్నా మన పరిస్తితి మెరుగైనా చైనా,జపాన్ ద.కొరియాలతో పోలిస్తే ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది. చైనా అనుసరిస్తున్నట్లు చిన్న వయసులోనే క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలి. నిర్దిష్ట ప్రణాళికతో క్రీడా సదుపాయాలు కల్పించాలి. 'టాప్' పథకం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించి వారికి సదుపాయాలు కల్పించటం ద్వారా ప్రస్తుతం మంచి ఫలితాలు వచ్చాయి. వీటిని మరింత విస్తరించాలి. క్రీడాకారుల ఎంపికలో కుల,మత,ప్రాంత బేధాలు విస్మరించి ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వాలి.

ఏషియన్ గేమ్స్‌లో సాధించిన విజయాలు స్ఫూర్తిగా 2024లో పారిస్‌లో జరగబోయే ఒలింపిక్స్‌కు ఇప్పటి నుంచే సాధన చేసి మెరుగైన ప్రదర్శనతో మన క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించాలని ఆశిద్దాం...



- డా॥ వి.సతీష్

## పల్నాటివ్యాప్తంగా.. "న్యాయానికి సంకెళ్లు"



(మొదటి పేజీ తరువాయి)
విధంగా పల్నాడులో అతిపెద్ద వ్యూహం అమలుకు శ్రీకరాం చుట్టారు. నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా మాజి మంత్రి యనమల రామకృష్ణుడు అల్లుడు, మాజీ టిటిడి ఛైర్మన్ పుట్టా సుధాకర యాదవ్ చిన్న కుమారుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టా టిడిపి నేతలుప్రతిజ్ఞ పూనారు. గురజాల, దాచేపల్లి పిడుగురాళ్ల నరసరావుపేట, పెదకూరపాడు, సత్తనపల్లి చిల కలూరిపేట నియోజకవర్గంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నేతలు, ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మండలంలో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం నుండి దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు పటాసంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు గావించారు. 75 తాళ్లూరు గ్రామంలోని శ్రీ అన్నపూర్ణాంబికా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో పూజారులు నుదురుపాటి హనుమంతరావు నుదురుపాటి హరినాథ్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మహానివేదన అష్టోత్తర పూజ లలితా సహస్ర కుంకుమార్చన పూజలతో త్రికాల అర్చన నిర్వహించారు. భక్తులు శ్రీదేవి శరన్నవరాత్రి మహొూత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

## ఏపూరి నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే

పెదకూరపాడు మేజర్‌న్యూస్:మండల పరిధిలోని బలుసుపాడు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఏపూరి నాగేశ్వరరావు అనారోగ్యముతో మృతి చెందగా వారి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాగేశ్వరరావు గత ఎన్నికలలో వైసిపి అభివృద్ధికి కృషి చేశారని వారి మృతి వైసిపి పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో బి హనుమంతరావు మందాల సుబ్బారావు ఉమామహేశ్వరరావు ఏపూరి కోటేశ్వరరావు శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# సత్యమేవ జయతే పాదయాత్ర





దాచేపల్లి, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివారావు ఆదేశాల మేరకు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమం గా అరెస్టు కాబడి 36రోజుల అయింది. రాజ మహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఉంటూ ఆరోగ్యం బాగాలేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఆయన ఆరోగ్యం త్వరగా బాగుపడాలని, ఏమచ్చాలేని చంద్రుడిలా కడిగిన ముత్యం వలె క్షేమంగా త్వరలో బయటకు రావాలని అల్లాను ప్రార్థిస్తూ దాచేపల్లి తెలుగుదేశం పార్టీ, ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో నారాయణపురం R & B బంగ్లా నుండి తక్కళ్ళపాడు సైదల్లి బాబా దర్గా వరకు ఆదివారం భారీ పాదయాత్ర చేయటం చేశారు. పాదయాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగ అద్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, జిల్లా పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి హసన్‌అమ్మద్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పై ఏ ఆధారాలు లేనటువంటి స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా ఇరికించి జైలుకు పంపడమే కాక గత 36 రోజుల నుండి ఆయన ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా కేసులో ఆధారాలు వెతుక్కుంటూ తాస్సారం చేయడం దారుణమన్నారు. ఇది వైసీపీ ప్రభుత్వ పతనానికి పరకాష్ఠా అన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓడిపోతున్నాం అనే భయంతో నేను 16 నెలలు జైలు శిక్ష అనుభవించాను ఏం మచ్చా లేని చంద్రబాబునాయుడుపై మచ్చ తీసుకోరాలనే కక్షతో ఈ కేసులో ఇరికించడం జరిగిందన్నారు. ఏ ఆధారాలు లేకుండా అరెస్టు చేసి 36 రోజులు కావస్తున్న ఆధారాలు కోసం వెతుక్కుంటూ 3300 కోట్లు స్కామ్ జరిగిందని నిరాధారమైన ఆరోపణలు చేసి తర్వాత 327 కోట్లు జరిగిందని చెప్పి చివరకు 27 కోట్లు తెలుగుదేశం పార్టీకి నిధులు మరలించారని న్యాయస్థానాలని నమ్మించాలని చూస్తున్నారు. నారా చంద్రబాబు నాయుడుకి జైలులో ఏదన్నా హాని తల పెట్టాలని చూస్తే వారికి ఏమన్నా జరిగితే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరించారు. నారా చంద్రబాబునాయుడు బెయిల్ మీద రాకుండా క్వాష్ పిటిషన్ తో ఏ తప్పు చేయని నిప్పు కణికలా బయటికి రావాలని ఓర్పుతో సహనంతో ఉన్నారు. ఆయన మంచితనం ప్రపంచమంతా చాటి చెప్పేలా వినూత్న కార్యక్రమాలతో తెలుగుదేశం పార్టీ శ్రేణులే గాక ప్రపంచంలోని మానవతావాదులు అందరూ ఆయన వెంట ఉన్నారని ఈ సందర్భంగా రుజువైంది. దాచేపల్లి పట్టణంలో కూడా గత మూడు రోజుల నుండి సర్వమత ప్రార్థనలో భాగంగా దైద అమరలింగేశ్వర స్వామి ఆలయం పాదయాత్ర, తంగెడ నుండి మఠంపల్లి వరకు పాదయాత్ర, ఈరోజు జరిగిన సత్యమేవ జయతే పాదయాత్ర అంటూ దాచేపల్లి నుండి తక్కెళ్ళపాడు సైదల్లి బాబా గారి దర్గా వరకు పాదయాత్ర కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు మహిళా మణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి మండల పార్టీ కన్వీనర్ బెల్లంకొండ చంద్రశేఖర్ బద్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, పల్నాడు జిల్లా మైనార్టీ విభాగ అధికార ప్రతినిధి షేక్ తుల్లా, గురజాల నియోజకవర్గం అధికార ప్రతినిధి నర్రా పుల్లయ్య అక్కినపల్లి బాలయ్య వేముల తిరుమల కుమార్ పగడాల భాస్కరరావు రుద్రాల అచ్చా రావు, దాచేపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ జానీ భాష, సయ్యద్ సైదా సయ్యద్ రసూల్ జిల్లా మహిళా అధికార ప్రతినిధి షేక్ నజీమున్, కార్యనిర్వ కార్యదర్శి కత్తి సరోజిని, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శివ నాగేంద్రం, మండల మహిళా అధ్యక్షురాలు షేక్ సఖినాభి, నియోజవర్గం మహిళ ప్రధాన కార్యదర్శి నాగూర్ బి, పిడుగురాళ్ల మండలం మహిళా అధ్యక్షురాలు వెంకటరమణ, దాచేపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ అహ్మద్, దాచేపల్లి మండల తెలుగు అధ్యక్షులు షేక్ నాయబ్ అబ్దుల్లా, పిడుగురాళ్ల మండల తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఖాసిం సైదా, నియోజవర్గ మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ వలి, అధికార ప్రతినిధి షేక్ మహబూ, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ హాఫీజ్, టంకం రఫీ, చికెన్ జానీ భాష, సయ్యద్ సైదా, షేక్ ఖాసిమల్లి, బ్రాహ్మణపల్లి జిలాని, తదితరులు, మరియు రాష్ట్ర, జిల్లా, పట్టణ మరియు మండల టిడిపి నేతలు, కార్యకర్తలు, మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో .. వ్యూహం మార్చుతోన్న టిడిపి..!!

(మొదటి పేజీ తరువాయి)
మహేస్ యాదవ్‌ను అభర్థిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు సమాచారం అందుతోంది. గతంలో ఈ పేరు ప్రస్తావనకు వచ్చినప్పటికీ కొన్ని అనివార్య కారణాల రీత్యా వెనుకబడింది. అయితే రానున్న ఎన్నికలు డబ్బుతోనే ముడివడి ఉన్న నేపధ్యంలో పారిశ్రామిక వేత్తలను రంగంలోకి దించితే ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉండవని భావించినట్లు తెలుస్తోంది. అదే విధంగా నర్సరావుపేట పార్ల మెంట్ ఆవిర్భఆవం నుంచి బిసి అభ్యర్థులు ఎవరు రంగంలో లేరు. కాగా, రానున్నప ఎన్నికలలో బీసీఓట్లు ప్రాధాన్యత సంతరించు కుంటున్న క్రమంలో బిసీ అభ్యర్థిని రంగంలోకి దించితే ఏడు అసెంబ్లీ పరిధిలోని బీసీలు కూడా టిడిపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంటుందని చంద్రబాబు భావిస్తున్నారు. 2019లో చేసిన పొరపాట్లు మళ్ళీ చేయ కుండా వ్యూహాత్మకంగా వెళితే పల్నాడు జిల్లాను కైవశం చేసుకోవచ్చున్న భావన టిడిపి అధినేతలో ఉన్నట్లు తెలుసోంది.

**పొత్తులో భాగంగా జనసేనకు నర్సరావుపేట అసెంబ్లీ..?**

గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న టిడిపి వ్యూహాలు ఆ పార్టీ నేతలకే అంతుపట్టడం లేదు. ముందుగానే సమాచారం ఇస్తే పాలక వైసిపి వ్యూహం మార్చుకుం టుందన్న భావన వారిలో కన్పిస్తుంది. ఇప్పటికే వ్యఊహాత్మక ఎత్తుగడలు వేయడంలో వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కొంతమంది బీసీ నేతలను రంగంలోకి దించే ఎత్తుగడను రూపొందించ కున్న విషయం విధితమే ఈనేపధ్యంలో నర్సరావుపేట కు సంబంధించి వైసిపి ఇప్పటికే అనీంష్త్ర అస్త్రాలను సిద్ధం చేసుకుని ఉంది. అవసరమైతే విజయం కోసం ఏ విధంగా అభ్యర్థులను రంగంలోకి దించాలో వ్యూహం ఉన్న వైసిపికి తిరుగులేని షాక్ ఇవ్వాలన్న భావనతో టిడిపి అధినేత చంద్రబాబు ప్రతివ్యూహాన్ని సిద్ధం చేశారు. ఇందులో భాగంగా జనసేనతో పొత్తు ఉన్న పక్షంలో జనసేన నర్సరావుపేట అసెంబీవల్ల సీటు అడిగేందుకు సిద్దండా ఉంది. ఈవిషయంలో చంద్రబాబు కూడా సానుకూలంగా ఉన్నట్లు జనసేన వర్గాల ద్వార తెలిసింది. కాగా ఇప్పటికే రెండు దఫాల నుంచి టిడిపిని మోస్తున్న ఆ పార్టి ఇన్‌ఛార్జి అరవిందబాబు శ్రమకు తగ్గట్లుగా ఆయనకు అరవిందబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారన్న భావన కూడా ఉన్నట్లు సమాచారం అందుతోంది. ఇక చిలకలూరిపేటలో పుల్లారావు ఉన్నప్పటికీ ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలు అధిష్టానం ఆగ్ర హించినట్లు తెలుసోంది. కాగా, చిలకలూరిపేటకు కొత్తవ్యక్తి భాష్యం ప్రవీణ్‌కు ఇవ్వవచ్చున్న ప్రచారం జరుగుతున్న క్రమంలో నర్సరావుపేట జనసేనకు , సత్తెనపల్లి మాజీ మంత్రి కన్నా లక్ష్మినారాయణకు కేటాయించిన నేపథ్యంలో జిల్లాఓ మరో రెండు నియోజవర్గాలను కూడా మార్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగతుంది. మెత్తం మీద నర్సరావుపేట(పల్నాడు) జిల్లా విషయంలో రెండు ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో ఎవరు ముందుగా ఉంటారో వారికే మైలేజి ఎక్కువగా ఉంటుందన్న భావన వ్యక్తమవుతోంది. సుమారు 1.2 లక్షల బీసి ఓటర్లు ఉన్న నర్సరావుపేట పార్లమెంటు నియోజక వర్గంలో బీసిలు ఎటు మొగ్గితే వారు విజయం సాధిస్తారనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

## తుగ్లక్ పాలనకు పరాకాష్ట న్యాయానికి సంకెళ్లు: అత్తిమల్ల రమేష్

పెద్దకూరపాడు మేజర్‌న్యూస్: చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేయించి, న్యాయా నికి సంకెళ్లు వేసిన పిచ్చి జగన్ నియంతృత్వ పోకడలు దేశమంతా చూస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. ఆదివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 నిమిషాలు మధ్యలో చేతులకు తాడు కట్టుకొని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి సంఘీభావంగా నిరసన తెలియ చేశారు. పెదకూరపాడు గ్రామ ఉపసర్పంచ్ జాగర్లమూడి రఘు, పెదకూరపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు వెల్లలచెరువు సురేష్‌లు వున్నారు.



# కంటి పరీక్షలు నిర్వహించిన చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్

పిడుగురాళ్ల రూరల్, మెజర్‌న్యూస్: చల్ల గుండ్ల చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చల్లగు ండ్ల శ్రీని వాస్ సహకారంతో శంకర కంటి ఆసు పత్రి పెదకాకాని,జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యం లో,పట్టణం లోని పిల్లుట్ల రోడ్డులో అంజుమాన్ షాది ఖానాలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిం చారు.వైద్య శిబిరాన్ని ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ రావిపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ శిబిరం నందు కంటి సమస్యల తో బాధపడుతున్న 360 మం ది రోగుల కు కంటి పరీక్షలతో పాటుగా బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి వీరిలో 168 మంది రోగులను కంటి శుక్లముల శస్త్ర చికిత్సల నిమిత్తం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిం ది.ఈ శిబిరం లో శంకర కంటి ఆసుపత్రి చెందిన కంటి వైద్య నిపుణులు వైద్యులు డాక్టర్ స్పందన,డాక్టర్ దీక్ష గుప్తా,





చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్, బండారు చిరంజీవి,చల్లగుండ్ల నాగేశ్వర రావు, అక్కినపల్లి సైదులు,గూడూరి జానకి రామ్,గోళ్ళ సాయిచంద్, భాష,చల్లా శ్రీకాంత్ పాల్గొన్నారు.శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ రవికాంత్,రవి కుమార్,పారామెడికల్ స్టాప్,పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన యువత పాల్గొని స్వచ్ఛందంగా సేవలం దిం చారు.పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని ఈ చక్కటి అవకాశాన్ని సద్విని యోగపరుచుకున్నారు.

# అనారోగ్యంతో వైసీపీ కార్యకర్త కొమర కొండలు మృతి

కారంపూడి, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపీ కారంపూడి మండల బీసీ విభాగం నాయకులు కొమర. కొండలు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. అయన మృతదేహాన్ని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, యువజన విభాగం పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల జోనల్ ఇంచార్జి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి కారంపూడిలోని కొండలు నివాసనికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం 30వేల రూపాయలను పిన్నెల్లి. వెంకట రామిరెడ్డి కుటుంబసభ్యులకు అందించారు. కొమర. కొండలు మృతి చాలా బాధాకరమని కొండలు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అయన ఈ సందర్బంగా అన్నారు. అయన



వెంట ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షఫీ, సర్పంచ్ రామావత్. ప్రమీల భాయి తేజానాయక్, వడ్డెర సంఘం నాయ కులు కొమర. పిచ్చయ్య, బొమ్మిన. అల్లయ్య, వైసీపీ యువజన విభాగం నాయకులు చిరుమామిళ్ల. శ్రీకాంత్, పాతూరి. రామిరెడ్డి, అక్బర్ జానీ భాషా, కొమ్ము. చంద్రశేఖర్, కరాలపాటి. సుబ్బారావు, జడ్పీ హైస్కూల్ విద్య కమింగ్ చైర్మన్ అతుకూరి. గోపి, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, కొమ్ము. చంద్రశేఖర్, కాలే. రాంబాబు, జొన్నలగడ్డ. శ్రీను, సురే. సుబ్రహ్మణ్యం, పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు తండా. జావీద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మూలకలూరు గ్రామంలో స్వచ్ఛభారత్

నూజెండ్ల, మేజర్‌న్యూస్: ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మండలంలోని మూలకలూరు గ్రామంలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ సమన్వ యకర్త కంచర్ల సుబ్బరామయ్య అంగన్వాడి కార్యకర్తలు దేవి, రమాదేవి, వివో ఏ ధనలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ వారణాసి, క్లాప్ మిత్రలు శ్రీను, ఏసు, ఆశాకార్యకర్త సలోమిల చే చేతులు చేతులు కడిగించి చేతుల పరిశుభ్రత గురించి విద్యార్థులకు గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.



# వైసీపీ ప్రభుత్వంలో న్యాయానికి సంకెళ్లు: షేక్ ముంతాజ్

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు శేఖర్ మండల కేంద్రమైన పెద్దకూరపాడు లో జిల్లా మహిళా కార్యదర్శి షేక్ ముంతాజ్ ఆధ్వర్యంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ అన్ని గ్రామాలలో న్యాయానికి సంకెళ్లు, బాబుతో నేను అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం తెలు గుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని అక్రమ అరె స్టు చేసి ఇప్పటికే 37 రోజుల నుంచి జైల్లో నిర్బంధించి ఈ సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని ప్రతి గ్రామ ంలో ప్రజలు సంకెళ్లు వేసుకొని నిరసన కార్యక్రమాన్ని నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా ముంతాజ్ మాట్లాడుతూ చంద్ర బాబు గారి ఆరోగ్యం అస్వస్థకు గురి అయిన గాని సరైన వైద్య సదు



పాయాలు లేకుండా ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారని, బాబు గారికి ఏమైనా అయితే దానికి పూర్తి బాధ్యత జగన్ రెడ్డి వహిం చాలని అందుకు అధికారులు కూడా బాధ్యులు అవు తారని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మహ మ్మద్ షరీఫ్ జాను ఇమాంస అబ్దుల్ ఖాదర్ గఫూర్ అబూజర్ నాగే శ్వరరావు సుభాని అబ్దుల్ రహిమాన్ గోరజాన్ పాల్గొన్నారు.

# చంద్రబాబు కోసం పాదయాత్ర, ప్రత్యేక పూజలు

ఈపూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు ను త్వరగా విడుదల చేయాలంటూ ఆయన ఆరోగ్యం బాగుండాలని నీరసనగా మండలం లోని ఉప్పరపాలెం టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు ఆదివారం పాద యాత్ర చేశారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, తప్పుడు కేసుల నుండి బయట పడాలని కోచెర్ల అంకాల పరమేశ్వరి అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొట్టి, ఆకు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడు తూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడిన విజన్ ఉన్న నాయకుడిని అరెస్టు చేసి ఈ ప్రభుత్వం సునకానందం పొందు తుందని వారు అన్నారు. ఉప్పరపాలెం గ్రామానికి చెం దిన మరియా బాబు చంద్రబాబు త్వరగా బయటికి రావా లని, ఆయన ఆరోగ్యం బాగుండాలని అమ్మవారికి తలనీ లాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలనాయకులు పార్టీ అధ్యక్షులుతిరుమల శెట్టి బాలయ్య, రాపర్ల జగ్గారావు,




కూరాకుల శ్రీనివాసరావుహనుమంతరావు, అయినాల కోటేశ్వరరావు, సురేష్,గోపు శ్రీనివాసరావు, నెల్లూరు శాం తారావు, బోడపాటి అంజయ్య, తుమాటి రామ కోటేశ్వ రావు తూమాటి రాము, అబ్బూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాడ, వాడలా న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేర కు, రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న న్యాయానికి సంకెళ్లు నిరసన కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 7 .05 గంటల వరకు చేతులకు తాళ్లు కట్టుకుని వారి స్వగృ



హం వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నారా చంద్రబాబు నాయుడుని కేవలం రాజకీయ కక్షతో ఎలాంటి ఆధారాలు లేకుండా అన్యాయంగా అరెస్ట్ చేసా రని అన్నారు. ఆయన 73 ఏళ్ల వయస్సులో డీహైడ్రేషన్ సమస్యతో చర్మ సంబంధిత వ్యాధితో బాధపడు తుంటే ఆయనకు పూర్తి స్థాయి ఆరోగ్యం అదించా ల్సిన ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోవడం అత్యంత బాధాకరం అని, దీనిపై ఎంతో బాధ్యత ఉన్న మంత్రులు కారుమురి నాగేశ్వర రావు, అంబటి రాంబాబు, బొత్స సత్యనారా యణ, సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణరెడ్డి చాలా దుర్మార్గంగా మాట్లాడుతూ హేళన చేస్తున్నారని, చంద్రబాబు ఆరోగ్యం ఏమైనా ఇబ్బంది తలెత్తితే తరువాత జరిగే పరిస్థితులకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. అనంతరం సైకో పోవాలి సైకిల్ రావాలని, న్యాయానికి సంకెళ్లు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, చౌటా శ్రీనివాసరావు, కోమటినేని శ్రీనివాసరావు, గన్నమ నేని శ్రీనివాసరావు, బత్తుల చంద్రశేఖర్, మారెళ్ళ స్వా మి, కంబాల వెంకటేశ్వరరావు, జాన్ బాబు, శ్రీను, జింక లోకేశ్వరరావు, సుబ్బారావు, శివప్రసాద్, సాంబశివరావు, బండారు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదల కావాలని కోరుతూ ప్రార్థనలు

నూజెండ్ల, మేజర్‌న్యూస్: వినుకొండ నియోజకవర్గం నూజండ్ల మండలం జం గాలపల్లె, కొత్త త్రిపురా పురం, ములకలూ రు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్య ంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ జంగాల పల్లె, కొత్త త్రిపురాపురం, ములకలూరు గ్రామాలలో చర్చల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన కార్యక్రమంలో SC నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ముస్లింలు వైసీపీ కి అండగా ఉండాలి

- కాంగ్రెస్ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరిన ముస్లిం కుటుంబాలు
- ఎన్నికల సమయంలో చేరటం కొత్త ఉత్తేజానిస్తుంది
- కష్టపడి పని చేస్తే పార్టీలో సముచిత స్థానం
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిదేనని, ఆ కృతజ్ఞతతో రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు నాడు వైయస్సార్ కు, నేడు జగన్మోహన్ రెడ్డికి అండగా ఉన్నారని ఇకమీదట కూడా సత్తెనపల్లిలో నాకు, రాష్ట్రంలో ఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు కోరారు. ఆదివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్ఆర్సిపి లో చేరిన 30 ముస్లిం కుటుంబాలకు ఆయన పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. స్థానికంగా జరిగిన ఈ కార్యక్రమానికి పట్టణ వైయస్సార్సిపి అధ్యక్షులు సహారా మౌలాలి అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడు తూ నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి, అసంపూర్తిగా ఉన్న షాదీఖానా నిర్మాణాలను పూర్తి చేసేందుకు, పెట్రోల్ బంక్ వద్దన్న స్థలాన్ని మసీదుకు శాశ్వతంగా ఇచ్చేందుకు,ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఈ ప్రభుత్వం అండగా నిలిచింది అన్నారు. పిడుగురాళ్ల మార్గంలో ముస్లిం కబరస్థాన్ పక్కనే ఉన్న కాళీ స్థలంలో 44 దుకాణాలు నిర్మించి ఇచ్చామని ,ఎంతోమంది పేద ముస్లిం మైనార్టీ సోదరులకు ఇవే ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయన్నారు. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన సహారా మౌలాలికి పార్టీ అధ్యక్ష పదవిని, షేక్ నాగూర్ మీరాన్ కు మున్సిపల్ వైస్ చైర్మన్ తో పాటు జిల్లా కమిటీ లోను సమచి స్థానం కల్పించామన్నారు. ఎన్నికల సమయంలో ముస్లిం మైనార్టీలందరూ తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ ల నుంచి స్వచ్ఛందంగా చేరటం నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. ఇక్కడ నన్ను రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గెలిపించుకోవడం కోసం మీరందరూ కష్టపడి పని చేయటం సంతోషించదగ్గ పరి ణామన్నవారు. జిలాని కి సంబంధించిన వారికి కూడా న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ఉన్న పనులు చేసి పెడతా మన్నారు. షేక్ చిన్న మాబు, సయ్యద్ మాబు, విజయవాడ బాజి, సయ్యద్ ఆదాం తదితరులను అభినం దించారు. పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడు తూ సమిష్టి కృషితో మీరందరూ వైఎస్ఆర్సిపిని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాల న్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల నుంచి వైఎస్ఆర్సిపిలోకి ఈ సమయం చేరటం కీలక పరిణామన్నారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సోదరులు వైయస్సార్సీపీలో చేరేందుకు వారు పేటెంట్ కలిగి ఉన్నారన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు, ముస్లింలకు అండగా రాష్ట్ర మంత్రి అంబటి ఉన్నారని వివరించారు. పార్టీలో చేరిన వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ముందుగా ముస్లిం మైనారిటీ, వైఎస్ఆర్సిపి నాయకులు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేదికపై స్వర్గీయ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, మర్రి సుబ్బారెడ్డి ,పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివ ప్రసాద్, ఇతర ముస్లిం మైనార్టీ నాయకులు ,పలువురు కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతితులు ఉన్నారు.

# నవరాత్రులకు ముస్తాబైన ఆలయాలు

రెంటచింతల, మేజర్‌న్యూస్: దసరా మహోత్సవాన్ని పుర స్కరించుకుని మండలంలోని అమ్మవారి ఆలయాలు నవ రాత్రి శోభతో అలరారు తున్నాయి. జగన్మాత నవ అవతారాలను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే పర్వ దినాలైన శరవ న్నవరాత్రుల ను అమ్మవారి ఆలయాల్లో నిర్వహిస్తుండడంతో భక్తుల దేవీ ఆరాధనలు, దేవీ స్తోత్రపారాయణాలతో



ఆయా ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నవరాత్రుల్లో అమ్మవారు వివిధ రూపాల్లో నవదుర్గ అలంకర ణలతో భక్తులకు దర్శనమిస్తూ ఆశీర్వది స్తుంది. దేవీ శరన్నవరాత్రులలో తొలి రోజైన ఆదివారం రెంటచిం తలలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ మాత, చౌడేశ్వరి ఆలయం, శ్రీ శివ రామక్రిష్ణ సేవా మందిరం, పాల్వాయి జంక్షన్ లోని దుర్గ గుడి, సత్రశాల గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున ఆలయంలో భ్రమరాంబిక అమ్మవార్లు స్వర్ణ కవచాలంకృత బాలాత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. బాలత్రిపుర సుందరీ దేవిని పూజిస్తే సద్బుద్ధి, కార్యసిద్ధి కలుగుతుందని భక్తుల నమ్మిక. అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం లలితా త్రిపుర సుందరీదేవికి దద్ధోజనం, క్షీరాన్నం నైవేద్యంగా సమర్పిం చారు. నవరాత్రులను పురస్కరించుకుని ఆయా ఆలయా లను విద్యుదీపాలంకరణలతో ముస్తాబు చేశారు.

# ప్రజాస్వామ్య హక్కుల దుర్వినియోగం



దాచేపల్లి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్ర మ అరెస్టును నిరసిస్తూ గురజాల నియోజకవర్గం రజక సాధికార కమిటీ ఆధ్వ ర్యంలో ఆదివారం దాచేపల్లి తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నిరాహార దీక్షను చేప ట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు మరియు రజక సంఘం నాయకులు శ్రీ అక్కినపల్లి బాలయ్య నేతృత్వంలో సుమారు 200 మంది రజకులు పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా అక్కినపల్లి బాలయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని ఎలాంటి ఆధా రాలు లేకుండా అక్రమ అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామ్య హక్కుల దుర్విని యోగానికి వైసిపి ప్రభుత్వం పాల్పడిందన్నారు. 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎలాంటి అవినీతి మచ్చలేని నేత చంద్రబాబు అన్నారు. ఈర్షతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు భాగంగానే ఆయనని అక్రమ అరెస్టు చేశారని దుయ్యబట్టారు మరల చంద్రబాబు కడిగిన ముత్యం వల్లే బయటికి వచ్చి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరుద్యోగ సమస్యలు తీర్చే విధంగా పేద బలహీనవర్గాల అభ్యున్నతి కోసం రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా తెలుగు దేశానికి అధికారాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్న వారిలో మండల పార్టీ అధ్యక్షులు బద్రి గారు తంగళ్ళ శ్రీనివాసరావు గారు అసనహమద్ గారు అచ్చా రావు గారు నర్రా పుల్ల య్య గారు చిలుముల దుర్గారావు గారు ఇంకా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు రజకులు ఆర్థిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. పెద్దారపు వెంకటేశ్వర్లు గురజాల రజక సాధికార కమిటీ అధ్యక్షులు గరికపాటి శివప్రసాద్ గారు పార్లమెంటు నియో జకవర్గ అధ్యక్షులు కోయ పుల్లారావు బండి రవి బండి నాగేశ్వరావు గారు మక్కెన శీను భీమవరపు కోటేశ్వరరావు గరికపాటి సూర్యనారాయణ అక్కినపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షలో రజకుల పెద్ద చిన్నకోటయ్య...



చంద్రబాబుకు మద్దతుగా రజకుల పెద్ద అక్కినపల్లి చిన్న కోటయ్య బాబు కోసం నేను సైతం అంటూ 99 సంవత్సరాల వయసులో కూడా తన ఆరోగ్యం సహకరించకపోయిన చంద్రబాబు పై ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో ఎంతో ప్రయాసపడి ఈ దీక్షలో పాల్గొని అక్రమ అరెస్టును ఖండించారు. గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారికి తన సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ 99 సంవత్సరాలు వయసులో కూడా ఆయన యొక్క కమిట్మెంట్ ని చూసి ప్రతి ఒక్కరు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## మహిళల కృతజ్ఞతలు తెలిపిన బాలయ్య ...

తెలుగుదేశం పార్టీ రజక మహిళా మహిళా నాయకురాలు పాదార్తి రాజేశ్వరి మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క సోదర సోదరీమణులకు శ్రీ అక్కినపల్లి బాలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



మాచర్ల, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరాం మెడికల్ కాలేజీ సహ కారంతో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ మానవునికి నయనం ప్రధానం మనీ, ప్రతి రోజు నేత్రా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కంటి లోని శుక్లాం,పొరలు ముదరగానే తక్షణమే కంటి ఆప రేషన్లు చేసుకోవాలని తెలిపారు. వైద్యశాల ప్రతినిధి ఆది మాట్లాడుతూ కంటి ఆపరేషన్ చేసుకునేవారు నెల రోజులపాటు తల స్నానం చేయకూడదని అన్నా రు. కంటి లోకి నీరు పోకుండా పలు జాగ్రత్తలు తీసు కోవాలని కోరారు. కంటిలోకి దుమ్ము, ధూళి పోకు ండా నిత్యం కళ్ళజోడు వాడాలన్నారు. ఈ కార్యక్రమ ంలో చుండూరు వెంకటేశ్వర్లు, పందిరి నరసింహారా వు, చుండురు సత్యనారాయణ, బచ్చు, రాజ్‌కుమార్, నేరెళ్ల నాగేశ్వరరావు, పాశం అర్జున్‌రావు, చందోలు నాగేశ్వరావు పాల్గొన్నారు. 18% మంది కంటి రోగులు పాల్గొనగా వారిలో 70 మందిని ఆపరే షన్ నిమిత్తం నంద్యాల శాంతిరాం మెడికల్ కాలేజ్, కు తీసుకెళు _న్నట్లు వైద్యశాల ప్రతినిధి మూర్తి తెలిపారు.